ఆదర్శప్రాయుడు అంబేద్కర్: ఎమ్మెల్యే కూన

విశాలాంధ్ర - ఆమదాలవలస: రాజ్యాంగ నిర్మాత బహుముఖ ప్రజ్ఞాశాలి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ ఆదర్శ ప్రాయుడని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ కాలనీ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మరణించి 68 ఏళ్ళు గడిచినా ఆయన ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడుగా ఉన్నారని గుర్తు చేశారు. ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బోనెల అప్పారావును ఈ సందర్భంగా అభినందించారు. కూటమి నాయకులు జనసేన ప్రతినిధి పేడాడ రామ్మోహన్రావు, బిజెపి ప్రతినిధి పేడాడ సూరప నాయుడు పలువురు నాయకులు అభిమానులు అంబేద్కర్‌కు పూలమాలు వేసిన నివాళులర్పించారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: విశాఖపట్నం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని ఎమ్మెల్యే గొండు శంకర్ విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రజలకు సుస్థిరమైన పాలన అందించాలని చెప్పారు. ఇటీవల జిల్లాలో జరుగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ఆరా తీసినట్టు శంకర్ చెప్పారు.

రాజ్యంగ నిర్మాతకు ఎమ్మెల్యే నివాళులు

విశాలాంధ్ర - రణస్థలం: మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఎచ్చెర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో రైతులకు ఎంతో మేలు

విశాలాంధ్ర - మందస: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ సదస్సులతో రైతాంగానికి ఎంతో మేలని తహశీల్దార్ ఎస్.హైమావతి అన్నారు. శుక్రవారం తాళ్లగురంటి, సిరిపురం సచివాలయాల పరిధిలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్న రైతుల సమస్యలు భూ వివాదాలు పరిష్కారం అవుతాయని అన్నారు. కార్యక్రమంలో డిటి రామకృష్ణ, ఆర్.ఐ చిన్నారావు, సిబ్బంది పాల్గొన్నారు.

మెగా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర - నరసన్నపేట: పట్టణంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 7వ తేదీన నిర్వహించే మెగా పేరెంట్స్, టీచర్స్ ప్రోగ్రాం ఏర్పాట్లను శుక్రవారం డిప్యూటీ డి.ఈ.ఓ ఆర్.విజయకుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నూతనంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరవుతారన్నారు. అలాగే పాఠశాలకు చెందిన విద్యార్థులు చదువులో, క్రీడల్లో తాము ప్రతీ యేటా సాధిస్తున్న ప్రగతిని జిల్లా అధికారులకు తెలియ జేయాలన్నారు. జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు సంతృప్తి చెందేలా కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా ఉపాధ్యాయ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ ఈ.ఓ పి.ద్రాక్షాయిణి, మండల విద్యా శాఖాధికారి యు.శాంతా రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వెంకటరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆదర్శప్రాయుడు

విశాలాంధ్ర - హిరమండలం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదర్శనీయులు అని ఆయన అడుగు జాడల్లో మనమంతా నడుచుకుందామని సామాజిక వేత్త పొట్నూరు సింహచలం అన్నారు. శుక్రవారం మండలంలోని అంబావిల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహం వద్ద గ్రామ పెద్దలు ముఖ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. పేద, ధనిక, మధ్య తరగతి, ఎస్సి, బిసి, ఎస్టీ, మైనార్టీ ప్రతీ ఒక్కరి కోసం రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

చాకిపల్లిలో అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర - టెక్కలి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి మహాసభను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిపల్లిలో ప్రధానోపా ధ్యాయులు ఎం.అనురాధ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని ఆమె కొనియాడారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు పి.జగదీశ్వరరావు, కె.దాల య్య, కె.నారాయణరావు, పి.చిన్నారావు, టి.వైకుంఠ రావు, కె.మురళీకృష్ణ, పి.ఋషి, బి.ఆనందరావు, ఆర్. జ్యోతి, కె.సుధారాణి, సిహెచ్.భారతి, ఎం.మోహిని, బి.నారాయణరావు, ఎస్.రమేష్ పాల్గొన్నారు.

కొత్తూరులో అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర - కొత్తూరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కొత్తూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో గల బాబాసాహెబ్ అంబేద్కర్ శిలా విగ్రహానికి కొత్తూరు మండల దళిత నాయకులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ సీనియర్ నాయకులు డి.జమ్మయ్య మాష్టారు, ముగడ మహేంద్ర కుమార్, తలచంద్ర రాంబాబు, టొంపల తిరుపతిరావు, బొడ్డేపల్లి కృష్ణారావు, వడమ శ్రీనివాసరావు, బొడ్డేపల్లి రామక్రిష్ణ, వడాల నాగభూషణరావు, గుడబండి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-నందిగాం: రైతుల సమస్యల పరిష్కరిస్తామని ఇన్‌చార్జి తహశీల్దార్ రామారావు అన్నారు. మండలం బిజి పల్లి, పోలవరం గ్రామాల్లో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు ఏ సమస్య ఉన్నా ఈ సదస్సులలో తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఆర్ఐ సింహాచలం తదితరులు ఉన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

విశాలాంధ్ర - పలాస: రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చ డానికి, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి అందరం కలిసికట్టుగా కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అన్నారు. శుక్రవారం కాశీబుగ్గ ఇందిరా కాలనీలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి దశ దిశలు నిర్ణయించిన అంబేద్కర్ చరిత్ర పుటల్లో ప్రపంచ మేధావిగా సుస్థిరంగా నిలిచిపోయారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు యువత పునరాంకితం కావాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ ప్రాథమిక సూత్రాలకు విరుద్ధంగా రాజ్యాంగ స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థలను మతవిద్వేషాల కోసం స్వీయ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలాస సీపీఐ నాయకులు సిహెచ్ వేణుగోపాల్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాస రావు, కాలనీ ప్రజలు పి.మోహన్‌రావు, హేమలత, సంతోష్, ప్రకాష్ పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం ఇసుక తవ్వకాలు జరపాలి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - సరుబుజ్జిలి: మండలంలోని పురుషోత్తపురం వద్ద వంశధార నదిలో జరుగుతున్న ఇసుక తవ్వకాలను ప్రభుత్వం నిబంధన ప్రకారం జరపాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శుక్రవారం పురుషోత్తపురంలో నిర్వహించే రెవెన్యూ సదస్సుకు హాజరైన సందర్భంగా ఇసుక ర్యాంపును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక తవ్వకాలు కూలీలతో తవ్వించాలన్నారు. వాహనదారుల నుంచి అక్రమ వసూళ్లు చేస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు. నదిలో తవ్వకాలు చేస్తున్న ప్రాంతాలను అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తవ్వకాలు చేస్తున్న నదీ ప్రాంతాన్ని సీసీ కెమెరాలో కనిపించేటట్లు ఉంచాలన్నారు. రోజువారి వెళ్లి వచ్చే వాహనాలపై ఆరా తీశారు అలాగే అక్కడ ఉన్న లారీ డ్రైవర్లతో మాట్లాడి తవ్వకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక నాయకులు కిల్లి సిద్ధార్థ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సివ్వాల సూర్యనారాయణ, మండల నాయకులు, సచివాలయం సిబ్బంది, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

పొందూరు, జి.సిగడాంలో అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర - పొందూరు: భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి పొందూరు, జి.సిగడాం మండలాల ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎం.సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి నిర్వహించారు. పీడిత తాడిత ప్రజల హక్కుల కోసం అలుపెరగని ఉద్యమ పోరాట యోధుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా 68వ వర్ధంతి సందర్భంగా జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి రేగిడి గవరాజు, ఉపాధ్యక్షులు సిరా రాము, రాష్ట్ర ఎటెండర్స్ యూనియన్ అధ్యక్షులు పోతయ్య, బంగారు రాజు, ఎర్రయ్య, రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాల్యమే జీవితానికి బలమైన బంధం

విశాలాంధ్ర-సోంపేట: బాల్యమే మనిషి జీవితానికి బలమైన బంధమని ఆ సమయాన్ని అలుసుగా తీసుకుని విలువైన కాలాన్ని వృధా చేయరాదని ప్రముఖ మనోవికాస నిపుణులు రాంబుడ్డి గణపతి విద్యార్థులను ఉద్బోధించారు. శుక్రవారం బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం కార్యక్రమంలో గణపతి మాట్లాడుతూ ఆకర్షణ ముసుగులో ప్రేమాయనాలు జరుపుకుని జీవితాలు నాశనం చేసుకోరాదని బాల్యంలో విద్యార్జనకే ప్రాధాన్యత ఇచ్చి ఉన్నత ఆవయాలు ఫలించేలా వ్యక్తిత్వాన్ని ధృడ పర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హోంగార్డుల సంక్షేమానికి ప్రాధాన్యం: ఎస్పీ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: హోంగార్డుల సంక్షేమానికి అత్యంత ప్రాధానం ఇవ్వనున్నట్టు ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. ఎచ్చెర్ల సాయుధ పోలీసు మైదానంలో శుక్రవారం నిర్వహించిన 62వ హోంగార్డ్స్ డేలో ఆయన మాట్లాడారు. హోంగార్డులు నూతనోత్తేజంతో మెరుగైన సేవలందించాలన్నారు. స్వచ్ఛంధ సంస్థగా ఏర్పడిన హోంగార్డ్స్ ఆర్గనైజేషన్ నేడు పోలీసులకు అనుసంధానంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో ప్రస్తుతం 751 మంది హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. గార పోలీస్ స్టేషన్లో రాత్రి విధుల్లో ఉన్న హోంగార్డు రాజేశ్వరి ఇటీవల స్టేషన్ సమీపంలో పాము కాటుకు గురైన ఓ మహిళకు తక్షణ వైద్య సాయం అందజేయడంలో సహకరించి ప్రాణాలు కాపాడిందన్నారు. విధి నిర్వహణలో మృతిచెందిన హోంగార్డులకు ప్రమాద బీమా కింద రూ.10లక్షలు వర్తింపునకు చర్యలు తీసుకున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వివేకా నంద, శేషాద్రి, ప్రసాద రావు, సీఐలు ఇమ్మాన్యు వల్ రాజు, అవతారం, ఆర్ఐ నర్సింగరావు, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు. 35 ఏళ్ల సర్వీసు పూర్తిచేసిన హోంగార్డులు కృష్ణవేణి, రాజు, కృష్ణమ్మలకు, అలాగే విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపిన అనూరాధ, విశాలక్ష్మి తదితరులకు ఎస్పీ జ్ఞాపిక అందజేసి సత్కరించారు.

హైందవ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి

- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - ఆమదాలవలస: హైందవ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుప డాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని గేదెలవానిపేటలో ఉన్న స్వయంభు ఉమామహేశ్వర స్వామి పీఠం ప్రాంగణంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వరుని ఆలయ నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే శంకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ ధర్మ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ ఆలయాలను రక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఆధ్యాత్మికతతో మెలిగే వారికి క్రమశిక్షణ అలవడుతుందని తద్వారా దైనందిన జీవితంలో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. ప్రకృతి తో మమేకమై ఉండే హైందవ ధర్మం గొప్పతనం నేటి తరం పిల్లలకు తల్లిదండ్రులు తెలియజెప్పాల న్నారు. బంకుపల్లి రామచంద్ర మూర్తి శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై విమర్శలు

విశాలాంధ్ర -జలుమూరు: సారవకోట మండల పరిధిలో వెంకటాపురం నుండి ఆరు కిలోమీటర్ల ప్రధాన రహదారి పొడవున నూతన జంక్షన్ వరకు రోడ్డు ఇరువైపులా ధాన్యాన్ని ఎండ వేస్తూ వర్షాలకు ధాన్యాన్ని కప్పుకుంటున్నారు. రైతుల నోట బాధాకరమైన మాట వినిపిస్తుండగా అధికారులు మాత్రం చక్కనైన సహాయం ప్రభుత్వం అందిస్తుందని చెప్తున్నారు. ఎక్కడ చూసినా ధాన్యం నిల్వలు బాహాటంగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం తరుపున కొనుగోలు చేసేందుకు రకరకాల నిబంధనలు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. ఈ విషయాన్ని సారవకోట మండల వ్యవసాయ అధికారి ఎస్.వెంకటరమణను వివరణ కోరగా జిల్లాలో దాదాపు సారవకోట మండలమే ధాన్యం కొనుగోలు ప్రధమ ద్వితీయ స్థానంలో ఉందని వెంకటరావు స్పష్టం చేశారు. ఇప్పటికీ 16 వేల టన్నులు 1.60కింటాలు ప్రభుత్వం తరపున కొనుగోలు చేశామని ఆయన స్పష్టం చేశారు. గత ఏడాది 26 వేల టన్నులు కొనుగోలు చేయగా ఎప్పటికీ 16000 టన్నులు కొనుగోలు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. నిబంధనలకు అనుకూ లంగా ఉంటే అందరు రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు 80 కేజీల బస్తాకు 1840 రూపాయలకు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పద్మావతి

విశాలాంధ్ర - కవిటి: ప్రజా సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సు యొక్క ముఖ్య లక్ష్యమని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, తహశీల్దార్ బెహరా మురళీమోహనరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రెవెన్యూ సదస్సులు మండల పరిధిలోని నెలవంక గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రజలు, రైతుల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ పద్మావతి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో ఎటువంటి సమస్యలైనా కూడా నిర్ణీత గడువు తేదీ లోగా పరిష్కరించబడతాయన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తోందని, ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. మొత్తం 23 దరఖాస్తులు వచ్చినట్టు త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపతహసిల్దార్ ఎం.కృష్ణమూర్తి, స్థానిక సర్పంచ్ గౌతమి కుమార్ మోహన్ రెడ్డి, ఆర్ఐ రమణమూర్తి, మండల సర్వేయర్ మల్లికార్జున పాణిగ్రహి, టిఎఫ్ సర్వేయర్ శ్యామ్ సుందర్, వీఆర్వోలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల మరణాలకు అడ్డుకట్ట పడేనా..

ఎస్.ఎం.పురం గురుకుల విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర - ఎచ్చెర్ల: మెరుగైన ఫలితాలు సాధించడంలో ముందుండే ఎస్ఎం పురంలోని ఏపీ బాలుర గురుకుల పాఠశాలలో విషాదం చోటుచేసుకుంది. ఈ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ముద్దాడ దిలీప్కుమార్ (15) అనే విద్యార్థి గురువారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రెండేళ్ల క్రితం ఇదే పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడడం పెద్ద గొడవ జరిగిన విషయం తెలిసిందే. తాజాగా విద్యార్థి దిలీప్ కుమార్ ఆత్మహత్యతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. జలుమూరు మండలం పర్లాం మాకివలస గ్రామానికి చెందిన వాసదేవ రావు, లక్ష్మిల కుమారుడైన దిలీప్‌కుమార్ ఐదో తరగతి నుంచి ఇదే గురుకుల పాఠశాలలో చదువుతున్నాడు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న దిలీప్‌కుమార్ గురువారం రాత్రి బట్టలు ఆరబెట్టేందుకు తాడు కావాలని మరో విద్యార్థిని అడగ్గా ఆ విద్యార్థి ఇచ్చాడు. తరువాత దిలీప్‌కుమార్ రాత్రి తరగతి గది శ్లాబ్‌పై ఎక్కి అక్కడ నైలాన్ తాడుతో ఉరిపోసుకున్నాడు. అయితే శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో ప్రిన్సిపాల్ గణస్వామి పిల్లలను స్టడీ అవర్‌కు రావాలని చెప్పగా అందరూ వచ్చారు. అయితే దిలీప్ కుమార్ మాత్రం రాలేదు. దీంతో విద్యార్థులు వెళ్లి చూడగా దిలీప్ స్లాబ్ వద్ద కిందికి నైలాను తాడుతో వేలాడి ఉన్నట్టు గమనించి కిందికి దింపారు. అప్పటికే ఆ విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న ప్రిన్సిపాల్ విద్యార్థి తల్లిదండ్రులకు, పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఈ సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని పోలీసులకు సూచించారు. విద్యార్థి తల్లిదండ్రులకు రూ.10 వేలు పరిహారం అందజేసి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీనిచ్చారు. అనంతరం రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ మాట్లాడి విషయాన్ని చేరవేశారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా టీడీపీ మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, మాజీ సర్పంచ్ చౌదరి అవినాష్ పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ గొంటి నర్సింగరావు, బీజేపీ సీనియర్ నేత సంపతిరావు నాగేశ్వరరావు పాల్గొన్నారు. శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఈవో ఎస్.తిరుమలచైతన్య, ఎంఈవో కారు పున్నయ్య సంఘటనా స్థలాన్ని సందర్శించారు. జేఆర్పురం సీఐ అవతారం, ఎస్ఐ వి.సందీప్ కుమార్ పరిస్థితిని సమీక్షించారు. విద్యార్థి మృతిని ఆత్మహత్యగా కేసు నమోదుచేసి, పోస్టుమార్టం నివేదిక అనంతరం సెక్షన్ల మార్పుపై నిర్ణయం తీసుకుంటామని ఎస్ఐ సందీప్ కుమార్ తెలిపారు.

రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు: రైతులకు భూముల సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సుకు హాజరై దరఖాస్తులు చేసుకోవాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం వజ్రపుకొత్తూరు మండలం మెట్టూరు పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆమె మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో సర్వే పేరుతో రైతులను మోసం చేశారని రైతులు తమ భూములకు సంబంధించి వన్ బి అడంగల్ రావడంలేదని, తమ భూములు వేరే రైతు పేరుకు వెళ్ళిపోవడం వల్ల తీవ్ర ఇబ్బం దులకు గురయ్యారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేయాలని రాష్ట్ర మొత్తం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలాస ఆర్డీఓ వెంకటేష్, మండల టీడీపీ అధ్యక్షులు సూరాడ మోహన్ రావు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు బల్లోజు శశిభూషణ్, మరడ దుర్యోధనరావు, మాజీ ఉప ఎంపీపీ దాసరి జె.జె.రావు, ఎంపీటీసీ సురేఖ, సర్పంచ్ ప్రతినిధి జోగి అప్పారావు, ఇన్చార్జ్ ఎమ్మార్వో మురళి పాల్గొన్నారు.

3.30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణ లక్ష్యం

- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్

విశాలాంధ్ర- టెక్కలి/కోటబొమ్మాళి: జిల్లాలో ఈ ఏడాది మూడు లక్షల 30 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్లు జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహమ్మద్ ఖాన్ తెలిపారు. నిమ్మాడ, రావిపాడులలో పౌరసరఫరాల సిఎంఆర్ డెలివరీ పాయింట్ గోదాముని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మొత్తం మీద 24 పౌరసరఫరాల గోదాములు ఉన్నాయని, మిల్లుల నుండి తయారైన బియ్యాన్ని సేకరించి సిఎంఆర్ పాయింట్ల ద్వారా గోదాములలో నిల్వ చేయడం జరుగుతుందన్నారు. ముందుగా జిల్లాలోనే నిమ్మాడ నుంచి బియ్యం సేకరణ ప్రారంభిస్తున్నామన్నారు. మిల్లర్లంతా లక్ష్యాలు చేరుకోవడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి, జిల్లా పౌర సరఫరా అధికారి జి.సూర్య ప్రకాష్ రావు, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ టి.వేణుగోపాల్, సహాయ మేనేజర్ శ్రీనివాసరావు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కె.హరి వరప్రసాద్, మండల టిడిపి అధ్యక్షుడు బోయిన రమేష్, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, కోరాడ గోవిందరావు, తదితరులు పాల్గొన్నారు.

పశుగణన ప్రగతిని మరింత అభివృద్ధి చేయాలి

జిల్లా నోడల్ అధికారి నారాయణరావు

విశాలాంధ్ర - జలుమూరు: పశుగణ ప్రగతిని గ్రామస్థాయిలో మరింత అభివృద్ధి చేయాలని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నారాయణరావు అన్నారు. శుక్రవారం చల్లనిపేట గ్రామంలో పశు గణన ప్రగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు గణన దేశవ్యాప్తంగా జరుగుతుందని, పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఇంటింటికి వచ్చి ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కుక్కలు ఇతర జంతువులు 16 రకాల జాతులకు సంబంధించిన పశువులకు సమగ్ర సమాచారం సేకరిస్తారన్నారు. మండలంలో 16595 గృహాలలో ఈ పశు గణన చేయడానికి ముగ్గురు పర్యవేక్షణ అధికారులను, ఏడు మంది ఎన్యూమరేటర్లను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వంచ రెడ్డి రామచంద్రరావు, ఏడి లోకనాథ్, వైద్యాధికారిణి డాక్టర్ ముద్దాడ దీప్తి పాల్గొన్నారు.

బడుగుల ఆశా జ్యోతి డా. బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర - పోలాకి: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ని మండలంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. స్థానిక సర్పంచ్ మజ్జి రమణమ్మ లక్ష్మీనారాయణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మజ్జి రమణమ్మ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని వారి అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ప్రతినిధి ముద్దాడ బైరాగినాయుడు, డోల సుదర్శన్‌రావు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ అధ్యక్షులు రోనంకి కృష్ణంనాయుడు, మాజీ ఎఎంసి చైర్మన్ బైరి భాస్కరరావు, లుకాలపు రాంబాబు, ఎంపీటీసీ ప్రతినిది తూలుగు అశోక్, వల్లంనాయుడు, మాస్టారు కిల్లి వేణుగోపాల్‌రావు, పంచాయతీ సెక్రటరీ చంద్రరావు, డాక్టర్ రవికుమార్, కొంగరపు వైకుంఠరావు, కాతార ఎర్రన్నాయుడు, మాస్టర్ కొర్లాన చిన్నప్పన్న, గౌరవ అధ్యక్షులు సురాన కసరయ్య, తాడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవసమాజ నిర్మాణం ధ్యేయం కావాలి: సీఐ

విశాలాంధ్ర - సోంపేట: నవసమాజ నిర్మాణమే ధ్యేయంగా మీడియా కృషి చేయాలని సోంపేట సీఐ బి.మంగరాజు పేర్కొన్నారు. సోంపేటలో శుక్రవారం నూతనంగా ప్రారంభించబడిన జనతా దినపత్రిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రధాన శివాజీ, డాక్టర్ ఏ.వి.రామకృష్ణ, డాక్టర్ ఎస్.రాజేంద్రప్రసాద్, డాక్టర్ పి.దుర్యోధన, ఎస్సై లవరాజులతో కలిసి సీఐ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యాలయంలో ఒక్కొక్కరు వివిధ విభాగాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రం రాక పూర్వం నుంచి ఇప్పటి వరకు అలాగే భవిష్యత్తులో మీడియా రంగం పాత్ర అనిర్వచనీయమని అన్నారు. ఎటువంటి వివక్షకు తావు లేకుండా సామాజిక కోణంలో నిత్యం ఆలోచిస్తూ అట్టడుగు వర్గాల అభివృద్ధికి తగు ప్రాధాన్యం ఇవ్వాలని సూచిం చారు. సమాజంలో అక్రమాలు, అవినీతి, రాజ్యాంగ విలువలకు తిలోదకాలివ్వడం తదితన అంశాల పట్ల ప్రధానంగా దృష్టి సారించి నిష్పక్షమైన పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిక్కోలు టుడే దినపత్రిక ఎడిటర్ షన్ముఖరావు, జనతా పత్రిక ఎండీ రాజు, సంపాదకులు నరేష్, స్థానిక పాత్రికేయులు పాల్గొన్నారు.

తల్లికి సేవ చేయలేక ఉరి వేసుకున్న మహిళ

విశాలాంధ్ర-నరసన్నపేట: అనారోగ్యానికి గురైన తల్లికి సేవ చేయలేకపోతున్నాననే బాధతో కుమార్తె ఉరి వేసుకొని మృతి చెందిన ఘటన పట్టణంలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు మండలంలోని గొట్టివల్లి పంచాయితీ రెడ్డికపేట గ్రామానికి చెందిన బుడుమూరు శోభారాణి(32) అనే వివాహిత తన తల్లి, విజయలక్ష్మీ గత కొన్ని సంవత్సరాల నుండి తీవ్ర అనారోగ్యానికి గురైందని, ఆమెకు సేవలందించిన మృతురాలు, శోభారాణి గురువారం రాత్రి ఎవరూ ఇంటిలో లేని సమయంలో బెడ్‌రూంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని, మృతి చెందిందని పోలీసులు తెలిపారు. మృతురాలు భర్త, గిరిబాబు సంతబొమ్మాళి మండలం మూలపేట పోర్టులో సూపర్‌వైజర్‌గా ఉద్యోగం చేస్తున్నారని, ఈమెకు ఇద్దరు కుమారులున్నారని, వీరు ఇంటర్మీడియట్ చదువుతున్నారని తెలిపారు. మృతురాలు తండ్రి, ఇలపండ సింహాచలం జలుమూరు మండలం, చల్లపేటలో నివాసముంటున్నారు. ఈయన రిటైర్డ్ బి.ఎస్.ఎఫ్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. మృతురాలు తండ్రి, సింహాచలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ, సిహెచ్.దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

బడుగు వర్గాల కోసం పరితపించిన మహనీయుడు 'డా.అంబేద్కర్'

విశాలాంధ్ర-నరసన్నపేట: భారతదేశంలో బడుగు, బలహీన వర్గాల కోసం పరితపించిన మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత, డా.బాబా సాహెబ్ అంబేద్కరని నరసన్నపేట ఎస్.సి, ఎస్.టి సంక్షేమ సంఘం అధ్యక్షులు, పశుసంవర్థక శాఖ ఏ.డి, వి.జయరాజ్ అన్నారు. శుక్రవారం డా.అంబేద్కర్ వర్థంతి సంధర్భంగా స్థానిక శ్రీ లక్ష్మి టాకీస్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం ఎస్.సి, ఎస్.టి సంక్షేమ సంఘం, ప్రధాన కార్యదర్శి, డి.సి.టి.ఓ, ఉప్పాడ కేశవరావు మాట్లాడుతూ ఈ రోజు వ్యవస్థలన్నీ రాజ్యాంగ నిర్మాత, అంబేద్కర్ సూచనలు మేరకు పనిచేస్తున్నాయని, సమాజంలో బలహీన వర్గాల మీద అసమానతలు తొలగించేందుకు అందరం కలసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సహాయ కార్యదర్శి, నరసన్నపేట ప్రెస్ క్లబ్, ప్రధాన కార్యదర్శి, బి.జయవర్ధన్, ప్రతినిధులు, ధనం పాల్గొన్నారు.

సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధించాలి

విశాలాంధ్ర-పలాస: ప్రభుత్వం నిర్దేశించిన మేరకు ప్రతీ మండలంలో 9 అంశాలతో కూడిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించాలని పలాస, వజ్రపుకొత్తూరు మండలాల ఎంపిడిఓలు వసంత కుమార్, ఎన్ రమేష్ నాయుడు అన్నారు.శుక్రవారం పలాస మండల పరిషత్ కార్యాలయంలో పలాస డివిజన్ పరిధిలో ఉన్న మండల స్థాయి అధికారులకు పంచాయితీ అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం లేని గ్రామం, ఆరోగ్య వాతావరణం, బాలల స్నేహపూర్వక, నీరు, మౌలిక సదుపాయాలు కలిగిన, సామాజిక న్యాయం, భద్రత, మహిళా స్నేహపూర్వక గ్రామాలుగా తీర్చిద్దేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందించిన లక్ష్యాలను చేరుకునే విదంగా ప్రతీ అధికారి పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో పలాస మండల పంచాయతీ విస్తీర్ణాధికారి మెట్ట వైకుంత రావు, ఎన్ ఆర్ ఈ జి ఎస్ ఎపిఓ శంకర రావు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఇజం ప్రపంచానికి ఆదర్శం

విశాలాంధ్ర-మందస: అంబేద్కర్ ఇజం ప్రపంచానికి అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలకు, ఆదర్శమని షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి మోహనరావు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా మందసలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచాన్నే శాసిస్తుందని అన్నారు. అలాగే ఎ.ఎస్.ఐ శేఖరరావు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని, ఆయన రాసిన రాజ్యాంగం నేటి యువత పూర్తిగా అభ్యసించాలని అన్నారు. కార్యక్రమంలో మందస సర్పంచ్ ప్రతినిధి లక్ష్మణరావు, విశ్రాంతి ఐఎఎస్ రుంకు అప్పారావు, కార్యదర్శి కాళిదాసు, విశ్రాంతి లేబరు అధికారి వసంతరావు, చంద్రశేఖర్, శ్రీనివాసరావు, డాక్టర్ జయరాం, దుర్యోదన, శంకర్, శాంతారావులు పాల్గొన్నారు.

సొండిపూడి హైస్కూల్‌ది ప్రత్యేకమైన స్థానం



విశాలాంధ్ర-మందస: జిల్లా స్థాయిలో సొండిపూడి హైస్కూల్ కి ప్రత్యేకమైన స్థానం ఉన్నదని పాఠశాలకు మరింత ప్రోత్సాహిస్తామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషా అన్నారు. శుక్రవారం మండలం సొండిపూడి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.85 లక్షలతో నిర్మించిన అదనపు భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఏ మూలన క్రీడలు, క్విజ్ పోటీలు, సైన్సు ఎగ్జిబిషన్లు జరిగినా సొండిపూడికి స్థానం ఉంటుందని అటువంటి పాఠశాలకు అదనపు భవనాలకు రూ.15 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని అన్నారు. అన్ని పాఠశాలలు ఇదే తీరుగా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సొండిపూడి హెచ్‌ఎమ్ బి సుందర్ సాల్మాన్ కు అభినందనలు తెలియజేశారు. చిన్నారులు వేసిన పిరమిడ్లు, థింసా నృత్యాలు, తప్పెటగుళ్ళు ప్రదర్శణ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పైల సూర్యనారాయణ, ఎంఈఓ ఎం లక్ష్మణరావు, సర్పంచ్ సిహెచ్ నలినీ, ఎంపిటిసి దొడ్డ దమయంతి, ఉపాధ్యాయులు ఎస్ అప్పారావు, నగిరి కరుణాకర్, ఎస్‌ఎంసి చైర్మన్ తలగాన మాకమ్మ. నాయకులు సిహెచ్ లక్ష్మినారాయణ, అవుగాన ఈశ్వరరావు. నగిరి విజయబాబు పాల్గొన్నారు.

అధ్వాన్నంగా పాతపట్నం సరాలి రోడ్డు



విశాలాంధ్ర-జలుమూరు: నియోజకవర్గ కేంద్రం పాతపట్నం నుండి సరాలి వెళ్లే రహదారి పూర్తిగా పాడైనందున ప్రయాణికులు ప్రజలు పలుఅవస్థలు పడుతున్నారు. ఎంతో చరిత్ర కలిగిన రహదారి పూర్తిగా అధ్వాన్నంగా తయారవడంతో ఆ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కనీసం చిన్నపాటి వర్షం వస్తే ద్విచక్ర వాహనం ప్రయాణం చేయడానికి కష్టంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. శాసనసభ్యులు కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఈ రోడ్డును తక్షణమే మంజూరు చేయించి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మెగా పేరెంట్స్ టీచర్స్ ప్రోగ్రాం దిగ్విజయం చేయాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: ఈనెల 7వ తేదీ నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్, టీచర్స్ ప్రోగ్రాంను దిగ్విజయం చేయాలని మండల విద్యా శాఖాధికారి, యు.శాంతారావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఉర్లాంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సంధర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఎంఈవో, శాంతారావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడు ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పేరెంట్స్, టీచర్స్ మెగా సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. పాఠశాల పరిధిలో వున్న విధ్యార్థుల తల్లితండ్రులను ఆహ్వానించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కొల్లూరు హర్షవర్ధన్‌శర్మ, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు ద్వారా భూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-సోంపేట: రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులకు ఎదురయ్యే భూసమస్యలను పరిష్కరించుకోవచ్చని తహాశీల్దార్ డి.అప్పలస్వామి పేర్కొన్నారు. బెంకిలి గ్రామంలో శుక్రవారం జరిగిన సదస్సులో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతులు తమ భూములకు సంబంధించి జీరో విస్తీర్ణం గాని, తప్పుడు సర్వే నెంబర్లుగాని, ఇతరత్రా సమస్యలపై గ్రామసభలో అందించిన వినతుల మేరకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలో షెడ్యూలు మేరకు ప్రతి రోజు నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపతహాశీల్దార్ ఉమామహేశ్వరరావు, మండల సర్వేయర్ నాగేశ్వరరావు, ఎంఆర్‌ఐ కిరణ్, విఆర్వో అజయ్, విఎస్ ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాలకు షెడ్యూల్ మంజూరు

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట మండలంలో రైతు సేవ కేంద్రాల ద్వారా కనీసం మద్దతు ధరకు ధాన్యం సేకరణ కోసం రైతులకు షెడ్యూల్ మంజూరు ప్రారంభించారు. మండల వ్యవసాయ అధికారి, పౌరసరఫరాల డిప్యూటీ తాసిల్దార్ మండలంలోని సుంకిడి, మాకన్నపురం కొనుగోలు కేంద్రాలను, రైతుల ఆరబెట్టిన ధాన్యాలను పరిశీలించి తేమ శాతం పరిశీలించి వ్యవసాయ సహాయకులుతో రైతులకు షెడ్యూల్ ఏర్పాటు చేసారు. మండలంలో అందుబాటులో ఉన్న, రైతుల కోరిన ధాన్యం మిల్లులకు పంపించడం జరుగుతుందని, మిల్లు వద్దకు రైతులు అవసరం లేదని మిల్లు వద్ద ఏర్పాటు చేసిన కస్టొడియన్ ఆఫీసర్ ట్రక్ షీట్ ప్రాప్తికి మిల్లు వద్ద ధాన్యం దించేందుకు సహకరిస్తారని తెలిపారు. గడచిన రెండు రోజుల నుంచి బాగా వాతావరణం పొడిగా ఉన్నందున నూర్పులు వేగవంతం అవుతాయని కొనుగోలు కేంద్రాల సిబ్బంది తక్షణమే రైతుకు షెడ్యూల్ మంజూరు చేసి ధాన్యం మిల్లులకు చేరేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు శ్రీకాంత్, భార్గవి సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పోలాకి సచివాలయాన్ని పీడీ పరిశీలన

విశాలాంధ్ర-పోలాకి: మండలంలో పోలాకి సచివాలయం మధ్యాహ్నం 1:00 సమయంలో పిడి కిరణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా డిజిటల్ అసిస్టెంట్ వెంకటలక్ష్మి తో పెండింగ్ లో ఉన్న వాటిని వేగవంతం చేయాలని సూచించారు. మహిళా పోలీస్ సృజనాదేవి పంచాయతీ సెక్రెటరీ నలుగురు ఉండడంతో ఈ మేరకు ఆయన రికార్డులను పరిశీలించారు.

మంకినమ్మ ఆలయ ప్రతిష్ట

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం బైపల్లి గ్రామం తెప్పల కుటుంబీకులు మంకినమ్మ అమ్మవారి గుడిని శుక్రవారం ప్రతిష్ట చేశారు. అనంతరం అమ్మవారిని మేళ తాళాలతో ఊరేగింపు చేసి తోటలో నిర్మించిన గుడికి తీసుకువెళ్లారు. అక్కడ వేద పండితులతో మంత్రాలతో గుడి ప్రతిష్టించారు. అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

సమస్యల పరిష్కారానికి సదావకాశం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: భూముల యజమానులు తమ భూములకు సంబంధించిన రికార్డులు ఇతర సమస్యలు పరిష్కరించుకొనేందుకు రెవిన్యూ సదస్సుల ద్వారా సదావకాశం లభిస్తుందని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి అన్నారు. పురుషోత్తపురంలో తాహాశీల్దార్ వెంకటరావు అధ్యక్షతన శుక్రవారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు. పురుషోత్తపురం 1,2 వార్డుల పరిధిలో గల భూములు సర్వేచేయించాలని అక్కడి ప్రజలు వినతులను అందించారు. రైతుల పట్టాదారు పాస్ పుస్తకాల్లో, ఆన్‌లైన్ 1బి అడంగల్‌లకు సరిపోలకుండా చాలా నమోదులు ఉన్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఉప తహశిల్దార్ ఎస్. శ్రీహరిబాబు, సి.ఎస్.డి.టి సంతోష్, 3వార్డు కౌన్సిలర్ పత్రి తవిటయ్య, 2వ వార్డు ఇన్‌ఛార్జ్ గాలి పాపారావు. గ్రామస్తులు డి.జగన్నాయకులు, సారధి తదితరులు పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండండి



విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : అనవసరంగా తగాయిదాల్లో పాల్గొని పోలీసు కేసుల్లో ఇరుక్కుంటే ఇబ్బందులు పడాల్సివస్తుందని పట్టణ ఎస్సై ఈ. చిన్నంనాయుడు హరిజన వీధి ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం కార్జీవీధి హరిజన వీధిలో నిర్వహించిన సంకల్పం కార్యక్రమంలో ఆయన ప్రజలకు అవగాహన కల్పిస్తూ మత్తు పదార్థాలకు అలవాటు పడి ఆరోగ్యం పాడుచేసుకుంటూ కుటుంభ సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని, కష్టపడి తెచ్చుకున్న సంపాదన కుటుంభ,ఉన్నతికి ఉపయోగించుకోవాలని కోరారు. గంజాయి సేవించడం, అటువంటి మాదక ద్రవ్యాల అక్రమణ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించే ప్రయత్నం చేస్తున్నామని, బంధుత్వాల పేరుతొ నేరాలకు పాల్పడే వారికి ఆశ్రయం ఇస్తే శిక్షలు తప్పవని హెచ్చరించారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- ఎమ్మెల్సీ నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. ఈమెకు శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం కొత్త పుట్టుగలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇదివానిపాలెంలో... మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారతరత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ.మజ్జి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తనూజ పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెజ్జిపుట్టుగలో... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని స్థానిక సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు పొందల కృష్ణారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలో గల బెజ్జిపుట్టుగ గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి ని దళిత సంఘ నాయకులు గుర్రాల తేజేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు కృష్ణారావు, గ్రామస్తులు రామమూర్తి,బి మోహనరావు, పి జానకి రామయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ బౌద్ధ ధర్మ పునరుద్ధరణకు కర్త, బాల్యంలో అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురై, పేదరికాన్ని ఎదుర్కొంటూ, స్వయంకృషితో, స్వీయ ప్రతిభ తో స్వతంత్ర భారతదేశంలోకేంద్రమంత్రి పదవిని అలంకరించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బాలకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బోరివంకలో... తన కుటుంబాన్ని, జీవితాన్ని త్యాగం చేసి ఈ దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన విశ్వజ్ఞాని, సమానత్వానికి ప్రతీక, శీలశిఖరం, మహానేత బాబాసాహెబ్ అంబేద్కర్ అని కవిటి మండల దళిత సంఘం అధ్యక్షుడు మద్దిలి కేశవరావు అన్నారు. అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం కవిటి మండలం బొరివంకలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు సతీష్, విజయ్, బైరి తిరుపతిరావు, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు .

పి వై జి పుట్టుగలో... మండలంలోని పి వై జి పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి గ్రామస్తులు విద్యార్థులతో కలిసి దేవదాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కవిటిలో... కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. జె. పాపారావు, జి. విష్ణు మూర్తి, పి. హరి, కె. ఉగాది నాయుడు, బి. శ్రీను బాబు,డి. అనసూయ, కె.కరుణశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో ఆయన చిత్రపటానికి ఏవో రాణి, ప్రిన్సిపాల్ బిందు మాధవి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఆశ సాధనకు విద్యార్థులు అందరూ కృషిచేసి ఆయన మార్గదర్శనంలో నడవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కవిటీ టౌన్ లో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి మండల దళిత నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మొగలిపురి నాగేశ్వరరావు, మండల దళిత నాయకులు, సమతా సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు పందిరి లోకేష్, పందిరి హిమావతి, వంకిలి కేశవరావు, పందిరి కేశవరావు, పాటీ కుమార్, బడియా ధనుంజయ్ రావు, పాటి కేశవరావు, మర్రిపాటి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

బెలగాంలో... ఆర్ బెలగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాజ్యాంగ రచనా కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నమిత కుమారి సాహు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు నమితా కుమారి సాహు మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల ను ఉన్నత మైన అవకాశాలు వచ్చేలా రాజ్యాంగ రచన లో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు కృష్ణ, వంశీ, శోభన్ బాబు,సంతోష్, రేణుకాప్రసాద్, లక్ష్మణ్, దీపికా, రెయ్యన్న, జుధిష్ఠి, శ్రీనివాస్, త్రివేణి,భారతి, వనజాక్షి, విద్యార్థులు పాల్గొన్నారు.

నెలవంకలో... మండలంలో గల నెలవంక గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామం పెద్దలు తులసీదాస్, కృష్ణ, నరేష్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వారసులకు దక్కని భూములు..

పట్టించుకోని రెవెన్యూ అధికారులు..!

విశాలాంధ్ర-పలాస/మందస: మందస మండలంలో వారసత్వంగా సంక్రమించాల్సిన భూములు వారసులకు దక్కని పరిస్థితి నెలకొంది.వారసులకు చెందాల్సిన భూములు మాయమవుతున్నాయి. మందస తహశీల్దారు కార్యాలయంలో చట్ట బద్ధంగా భూములు పొందడానికి బాధితులు దరఖాస్తులు చేస్తూనే ఉన్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.సంవత్సరాలు తరబడి తహశీల్దారు కార్యాలయం చుట్టూ తిరిగినా భూ హక్కులు దక్కడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారసత్వంగా తమకు దక్కాల్సిన భూములు ఇతరులు పేరుతో కొంత భూ భాగం ఉన్నాయని , ఆడంగల్ కూడా మంజూరు చేయడం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు.దీనికి సంబంధించిన వివరాలతో పాటు బాధితులు అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

పారిగా రమ్మో : మందస మండలం చిక్కిడిగాం గ్రామానికి చెందిన పారిగా రమ్మో కు వారసత్వంగా సంక్రమించాల్సిన 15 ఎకరాల భూమిలో ఆరు ఎకరాల 50 సెంట్లు భూమిని రెవెన్యూ ఉద్యోగులు మాయం చేసారని 6 ఎకరాల 50 సెంట్లు ఇద్దరు వ్యక్తుల పేరుతో రెవెన్యూ కార్యాలయం రికార్డు లలో నమోదు చేసారని పారిగ రమ్మో ఆవేదన వ్యక్తం చేసారు.తన తండ్రి పారిగా కమలో 2021 సంవత్సరంలో మరణించారని తన తండ్రి పేరున ఉన్న 15 ఎకరాలు జీరాయితి భూమి పూర్తి స్థాయిలో తనకు చెందకుండా చేసారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరున్నర ఎకరాలు భూమి తన అదుపులో లేదని,మిగతా ఎనిమిదిన్నర ఎకరాల భూమి మాత్రమే తన అదుపులో ఉందని ఆయన తెలిపారు.తనకు వారసత్వంగా సంక్రమించాల్సిన భూమికి సంబంధించి మ్యూటేషన్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేస్తే మూడు సంవత్సరాలు అయిందని ,కానీ మంజూరు చేయడం లేదని ఆయన వాపోయారు.తన తండ్రి కి సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకం ఉందని ఆయన తెలిపారు.

చీకటి అనిల్: మందస మండలం సరియాపల్లి గ్రామానికి చెందిన చీకటి అనిల్ కు 80 సెంట్లు జీడి తోట ఉంది .తన తండ్రి చీకటి కోదండరావు కరోనాతో మరణించారు .తన తండ్రి కి చెందిన 80 సెంట్లు భూమి వారసత్వంగా తనకు సంక్రమించింది.ఈ భూమి నా స్వాధీనంలో ఉంది .కానీ ఈ భూమి దేవస్థానంకు చెందినదిగా రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేశారు. దీని వల్ల నేను రైతు భరోసా పథకం గాని,రైతు సంక్షేమ పథకాలు పొందలేక పోతున్నాను.తనకు న్యాయం చేయాలని తప్పులను సవరణ చేయాలని మూడేళ్లుగా కోరినా పట్టించు కోవడం లేదని తన భూమిని నిషేధిత భూముల జాబితాలో చేర్చడం అన్యాయమని చీకటి అనిల్ ఆవేదన వ్యక్తం చేసారు.

రఘునాథ్ రౌలో: తనకు చెందిన ఒక ఎకరా నలభై సెంట్లు భూమి తహశీల్దారు కార్యాలయంలో ఉన్న రికార్డులో మాయం అయిందని ,తన భూమి ఇతరుల పేరుతో అడంగల్ మంజూరు చేసారని రఘునాథ్ రౌలో తెలిపారు.దీంతో తాను వ్యవసాయ రుణాలు,బ్యాంక్ ద్వారా పొందలేక పోతున్నానని ,రైతు సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. తాను ముటేషన్లు కోసం దరఖాస్తు చేస్తే తహశీల్దారు కార్యాలయం లో తిరస్కరిస్తున్నారని తెలిపారు.తమకు న్యాయం చేయాలని ప్రాధేయ పడుతున్నారు.

లైసెట్టి కళావతి : మందస మండలం బాలాజీపురం గ్రామానికి చెందిన లైసెట్టి కళావతి భర్త రామ్మూర్తి 2021 లో అనారోగ్యంతో మరణించారు .తన భర్త వారసత్వంగా సంక్రమించాల్సిన భూమి కోసం ముటేషన్ సర్టిఫికెట్ కోసం తహశీల్దారు కార్యాలయానికి దరఖాస్తు చేసి రెండు సంవత్సరాలు అయిందని లైసెట్టి కళావతి ఆవేదన వ్యక్తం చేసారు తాను వృద్ధాప్యంతో బాధపడుతున్నానని ప్రతి రోజూ తహశీల్దారు కార్యాలయానికి మందస వెళ్ళాలంటే నడవలేక పోతున్నానని వాపోయారు. తనకు న్యాయం చేయాలని కోరారు.

రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలి

విశాలాంధ్ర-పలాస: రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలని రాష్ట్ర పౌర హక్కుల సంఘం అధ్యక్షులు వేడంగి చిట్టిబాబు అన్నారు. శుక్రవారం పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్స్ సహజ హక్కులను కాపాడుకోవాలని ఆ హక్కుల ఉల్లంఘన ఎలా జరుగుతుందో లోతైన విశ్లేషణ చేయాలన్నారు.ముఖ్యంగా ఆదివాసీల కోసం రాజ్యాంగంలో పొందుపరిచిన చట్టాలను నేటి పాలకులు ఎలా కాలు రాస్తున్నారో... అలాగే అంబేద్కర్ రాజ్యాంగ రచనకు ముందు ఆయన చేసిన సామాజిక హక్కుల పోరాటాలను క్షుణ్ణంగా వివరించారు.రాజ్యాంగ రచనలు దేశంలో వెనుకబడిన తరగతుల కోసం ఆయన కల్పించిన చట్టాలను వాటి ఫలితాలను మనువాదపు పాలకులు పెడచెవిన పెడుతున్నారని విమర్శించారు. మధ్య భారతంలో ఆదివాసీలపై జరుగుతున్న దాడులను దాని వెనుక ఉన్న కుట్రలను వివరించారు అక్కడ జరుగుతున్న రాజ్య హింసను తప్పుపడుతూ శాంతియుత వాతావరణం కావాలని డిమాండ్ చేశారు కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మిస్కా కిష్టయ్య మాట్లాడుతూ సనాతన ధర్మం పేరిట దళితులపై ఆదివాసీలపై జరుగుతున్న సామాజిక దాడులను ఖండించాలని రాజ్యాంగపరమైన హక్కులు కాపాడుకోవాలని అన్నారు.టీచర్స్ డెమోక్రటిక్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోత ధర్మారావు మాట్లాడుతూ ఈ దేశం కోసం అంబేద్కర్ చేసిన త్యాగాలను ఆయన అనుభవించిన అవమానాలను చాలా వివరంగా మాట్లాడారు నేడు సనాతన ధర్మం పేరిట జరుగుతున్న అన్ని రకాల దోపిడీని ప్రశ్నించాలని యువతను కోరారు. దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కగార్ ఆపరేషన్ పేరిట ఆదివాసీలపై జరుగుతున్న యుద్ధాన్ని ఆపాలని జీవించే హక్కును కాపాడాలని బూటకపు ఎన్ కౌంటర్లను ఆపాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిరి దానేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో దళిత బహుజన వాదులు దుర్యోధన, జోగారావు,గంగారావు, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు వంకల మాధవరావు పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు కుసుమ ప్రజా సంఘాల నుండి ధర్మారావు వీరాస్వామి జోగి కోదండరావు, వైకుంతరావు, దానయ్య గంగయ్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-టెక్కలి : ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా టెక్కలి పోలీస్ సబ్ డివిజన్ డిఎస్పీగా డిఎస్ఆర్ విఎస్ఎన్ మూర్తి శుక్రవారం బాధితుల స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి ఐపీఎస్‌ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మూర్తి మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. శాంతిభద్రతలకు ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని డిఎస్పి తెలిపారు. అనంతరం పలువురు ఎస్సైలు, ఏఎస్ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఘనంగా భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నాటి సమాజంలో ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ తన జీవిత కాలం చేసిన పోరాటం మరువలేనిదని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శ్రీకాకుళం స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద ఉన్న డా. బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చిరస్థాయిగా నిలిచిందన్నారు. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా భారతీయ సమాజంలో పేరుగాంచారన్నారు. అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందన్నారు. అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖారావం చరిత్ర ఉన్నంత వరకు మరువదన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడుగా అంబేద్కర్‌ను అభివర్ణించారు. కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు విశ్వ మోహన్ రెడ్డి, దళిత నాయకులు కంట వేణు, దుర్గారావు, రాంగోపాల్, గంజి ఎజ్రా, సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

శ్రీకాకుళం టౌన్: విద్య, ఉద్యోగం, సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాలలో దళిత, పీడిత ప్రజలకు సమాన హక్కులు కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపిన అంబేద్కర్ సామాజిక విప్లవ కారుడని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని అంబేద్కర్ జంక్షన్ లో 68వ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ అనగారిన వర్గాలను బానిసలుగా చూసిన మను ధర్మాన్ని తగలబెట్టి స్వేచ్ఛ, సమానత్వం, సోదరబావాన్ని పెంపొందించి భారత రాజ్యాంగాన్ని అందించిన బాబాసాహెబ్ బాటలో ప్రయాణించి తోటి వారిని సమానత్వంతో చూసే నవసమాజ నిర్మాణానికి అంకితం కావాలన్నారు. అంటరానితనం, వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్‌ను యువత ఆదర్శంగా తీసుకొని మార్పు తీసుకురావాలని సూచించారు. దేశాభివృద్ధిలో అంబేద్కర్ పాత్ర విస్మరించలేనిదన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలో మనందరం పయనించడమే ఆ మహనీయుడికి మనమిచ్చే అసలైన నివాళని పేర్కొన్నారు. ఈ టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జలుమూరు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి మండల కేంద్రంలో జలుమూరులో ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గ్రామస్తులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మామిడి సత్యనారాయణ, జలుమూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణ, నియోజకవర్గ ఇన్చార్జి మంత్రి నరసింహమూర్తి పలువురు నేతలు నాయకులు పాల్గొన్నారు. అంబేద్కర్ దేశానికి ప్రజల కోసం చేపట్టిన రాజ్యాంగం క్షుణ్ణంగా వివరించారు.

పలాస: అసమానతలు లేని సమాజం కోసం కృషి చేసిన మహనేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శుక్రవారం డా. బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కాశీబుగ్గ బస్టాండ్ ఆవరణలో గల ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహా మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆమె అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.అంబేద్కర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం,అభివృద్దే ధ్యేయంగా సమర్థవంతమైన పాలన అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, పార్లమెంటరీ కార్యదర్శి పి.విఠల్, పట్టణ టిడిపి అధ్యక్షులు బడ్డ నాగరాజు,గాలి కృష్ణారావు, కొరికాన శంకర్, సప్ప నవీన్, చంద్రశేఖర త్యాడి, టంకాల రవిశంకర్ గుప్తా, గురుటి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ : నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. శుక్రవారం డా. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కాశిబుగ్గ బస్టాండ్ ప్రాంతంలో గల డా.అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక వ్యవస్థ ఆధారంగా నిరుపమాన అధ్యయనంతో జాతీయ ఉద్యమంలో ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ఆలోచనలు ఉన్నతమైనవి అన్నారు.మానవ,అంతరాలు లేని సమాజం కోసం,దోపిడీ పీడనలు లేని వ్యవస్థ నిర్మాణంకు ఆయన చేసిన కృషి

మరువలేనిదని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు, సిద్ధాంతాలు, సమాజ హితమైనవి అన్నారు. ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడని, ఆయన జీవిత చరిత్రను తెలుసుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు.డా.అంబేద్కర్ దూరమై ఆరు దశాబ్దాలు దాటినా మనం జయంతి, వర్ధంతి కార్యక్రమాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దబ్బీరు నాగు, బల్ల శ్రీనివాస్, కౌన్సిలర్ సవర సోమేశ్, మీల జోగారావు తదితరులు పాల్గొన్నారు.

నందిగాం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో

ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తేదేపా నేతలు అజయ్ కుమార్ మల్ల బాలకృష్ణ పోలాకి చంద్రశేఖర రావు మదన్ గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైకాపా నేతలు మాజీ ఎంపీపీ కురమాన బాలకృష్ణ జద్యాడ జయరాం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పెద్దబానాపురంలో పీఏల కృష్ణారావు సుభద్రపురంలో ఎర్రగద్దయ్య పెద్దతామరపల్లిలో ప్రకాశరావులు మనిగాంలో గ్రామస్థులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఎచ్చెర్ల: ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు

వేసి నివాళులర్పించారు. వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని మాట్లాడుతూ దేశంలో ఆర్థిక అసమానతలు తొలగించి దేశాభివృద్ధికి కృషిచేసిన మహానుభావుడు అంబేద్కర్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.సుజాత, వర్సిటీ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.అనూరాధ, డాక్టర్ సీహెచ్. రాజశేఖరరావు, ఎస్వో డాక్టర్ సామ్రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లభ్యత పెంచాలి

- ధర పెరగకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : విశాఖ, విజయనగరం జిల్లాలు ఇసుక కోసం శ్రీకాకుళం జిల్లా పైనే అధిక శాతం ఆధారపడి ఉన్నందున జిల్లా నుంచి ఇసుక లభ్యతను మరింత పెంచాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ఇసుక లభ్యత, ధరలు, అక్రమ రవాణా, ఇతర ఫిర్యాదులపై ఆయన కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తో కలసి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో పాల్గొన్న ట్రాన్స్పోర్టర్లు, రీచ్ నిర్వాహకులు, బిల్డర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లతో మాట్లాడి అభిప్రాయాలు తెలుసుకున్నారు. రవాణా, తవ్వకం, వ్యయ భారం వినియోగదారులపై ఎక్కువగా పడకుండా చూడాలని స్పష్టం చేశారు. జిల్లాల్లో ఇసుక ధరలపై తరచుగా సమీక్షించాలని ఇసుక సమస్యలపై టోల్ ఫ్రీ 18004256012, వాట్సాప్ నెంబర్ 9701691657 ను సంప్రదించడం ద్వారా వివరాలు అడిగి తెలుసుకోవచ్చన్నారు. ఇసుక సరఫరా, ఎదురవుతున్న ఇబ్బందులపై ప్రజల నుంచి మరిన్ని వివరాలు తెలుసుకునేలా వ్యవస్థ పని చేయాలని ఆదేశించారు. అక్రమ రవాణా చేస్తున్న 11 లారీలను ఇటీవల సీజ్ చేసామన్నారు. నిబంధనలు పాటించక పోతే మరిన్ని కేసులు నమోదు చేస్తామని, నిబంధనలు పాటించని రీచ్ ల నిర్వహణ సంస్థల్ని బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. ఇసుక రవాణాకు బిల్లులు జారీ చేసే విధానం, నకిలీ బిల్లులను గుర్తించే విధంగా తీసుకునే చర్యలపై అవగాహన కల్పించారు. ఆయా రీచ్ లకు కేటాయించిన సిబ్బంది తప్పక అందుబాటులో ఉండాలని, స్థానికుల నుంచి ఇబ్బందులు, ఫిర్యాదులను పరగణలోకి తీసుకోవాలని చెప్పారు. ఇసుక లభ్యత ఎక్కువగా ఉంటే ధర తగ్గుతుందని, అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. ఎడ్ల బళ్లపై ఇసుక తీసుకువెళ్ళే వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని, రాత్రి వేళల్లో అక్రమ తవ్వకాలు జరగకుండా నిఘా పెంచాలని, రాత్రి వేళ రవాణాకు ఎలాంటి ఇబ్బంది లేదని ఆదేశించారు. అన్ని రీచ్ లలో లైట్లు, కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం ఆయా వర్గాల నుంచి అభిప్రాయాలను, క్షేత్ర స్థాయిలో సమస్యలను అడిగారు. సమావేశంలో ఆర్డీవోలు కృష్ణమూర్తి, సాయి ప్రత్యూష, మైన్స్ డిడి మోహనరావు, డీఎస్పీ వివేకానంద, పలువురు సిఐ లు, సంబంధిత రీచ్ ల పరిధిలోని తహశీల్దార్లు, క్రెడాయి ప్రతినిధులు, రీచ్ నిర్వాహకులు, ట్రాన్స్పోర్టు పాల్గొన్నారు.

పల్లె పండుగ పనులపై ప్రత్యేకశ్రద్ధ చూపించండి

- డ్వామా పిడి బి సుధాకర్ రావు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : పల్లె పండుగ పనులతో పాటు ప్రభుత్వ ప్రాధాన్యత పనులు సత్వరమే పూర్తి చేసినందుకు గాను సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి. సుధాకర్ రావు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మండలంలోని అజ్జరాం గ్రామంలో జరుగుతున్న పైకప్పు నుండి వచ్చే నీటిని భూమిలోకి ఇంకింపజేసే పనులతో పాటు గోకులాల పనులును పిడి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేసిన ఆయన పల్లె పండుగ పనులలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో జరుగుతున్న సిమెంట్ రహదారులు, కాలువల పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఈ విషయంలో ఉదాసీన వైఖరిని అవలంబించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రౌండ్ అయిన పనులను తక్షణమే ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని, అదేవిధంగా రోజువారి పనుల ప్రగతిని జిల్లా కార్యాలయానికి సకాలంలో నివేదించాలని కోరారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బందితో ఉపాధి సిబ్బంది సమన్వయం చేసుకొని పనుల పురోగతికి దోహదపడాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఎటువంటి సమస్యలు ఉన్న జిల్లా కార్యాలయానికి తక్షణమే తెలియజేయాలని సూచించారు. ఎప్పటి కప్పుడు బిల్లులను అప్లోడ్ చేయాలని అన్న పిడీ మండలాల వారీగా నిర్దేశించిన టార్గెట్ల మేరకు ప్రతిరోజు వేతనదారులకు పని దినాలను కల్పించాల్సిందేనని దిశా నిర్దేశం చేశారు. గోకులాలు భూగర్భ జల మట్టాన్ని పెంపొందింపజేసే పనులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పచ్చదనాన్ని పెంపొందించేందుకుగాను ప్లాంటేషన్ పనులను పూర్తిస్థాయిలో చేపట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో వీడీ వెంట ఏపిఓ శోభారాణి, ఈసీ నారాయణమ్మ టీఏలు సురేష్, ప్రభాకర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఇది ఒక మంచి వేదిక

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఇది ఒక మంచి వేదిక అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. శుక్రవారం నుండి జనవరి 8వ తేదివరకు నిర్వహించనున్న రెవిన్యూ సదస్సుల కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండలం పురుషోత్తం పురం గ్రామంలో ఆమదాలవలస నియోజకవర్గం శాసనసభ్యులు కూన రవికుమార్ తో కలసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రావికుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో సివిల్ సమస్యలు ఉంటే గ్రామ పెద్దల ద్వారా లేదా సివిల్ కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క రైతు బాధ్యత గల పౌరుడిగా నీటి తీరువా చెల్లించుకోవాలని కోరారు. అలాగే భూ బదలాయింపులు కాకుండా ప్రతి ఒక్కరూ భూములను విక్రయించిన, ఏ ఇతర కారణాలతో బదలాయింపు చేసిన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ హక్కుల వివరాలను గ్రామాల్లో ప్రజలకు అధికారులు తెలియజేయాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. చెరువులు కాలువలు చెరువు గర్భాలు కాలువ గట్టుపై పట్టాలిచ్చే హక్కు ప్రభుత్వానికే లేదన్నారు అలాంటి వారు ఉంటే ఆయా స్థలాలు ఖాళీ చేయాలని సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తుంది అన్నారు. ఈరోజు నుంచి జనవరి 8 వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తం కండి

విశాలాంధ్ర-పొందూరు: పెట్రేగిపోతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సత్యనారాయణ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సంకల్పం కార్యక్రమంలో అధికారులకు అవగాహన కల్పించారు. నేరాలు ఘోరాలు ఎక్కడ ఏమి జరిగినా తక్షణమే స్టేషన్ కు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. మత్తుకు బానిసలైన యువతిపై ప్రత్యేక దేగకు వెయ్యాలన్నారు. ఆడపిల్లలు పక్షాన చట్టం ఉందని, చట్టాన్ని విస్మరిస్తే శిక్ష తప్పదన్నారు. ఐ సి డి ఎస్ పిఓ,ఎస్. అనురాధ మాట్లాడుతూ ఆడపిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తలను విపులంగా వివరించారు. సమాజంలో సమస్యలను ఎదుర్కోవలసిన సామర్థ్యం పెంపొందించుకోవాలనిఆమె

అన్నారు. బాల్య వివాహాలు జరుపుతే చట్టప్రకారం శిక్షలు అవుతారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మన్మధరావు,ఏ పీ ఓ ఆర్ శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

బాలికలు విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

వన్‌స్టాప్ సెంటర్ సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ హిమబిందు

విశాలాంధ్ర-నరసన్నపేట: బాలికలు విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వన్ స్టాప్ సెంటర్, సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్, వై.హిమబిందు అన్నారు. శుక్రవారం మండలంలోని సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో ఆడపిల్లలను రక్షిద్దాం.. ఆడపిల్లలను చదవనిద్దాం అనే నినాదంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా హిమబిందు విధ్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆపద సమయంలో ఉన్న మహిళలకు ఆపన్నహస్తంగా వన్ స్టాప్ సెంటర్లు ఉన్నాయన్నారు. అలాగే సమాజంలో ఆడపిల్లలను చదివించటంతో పాటు వారి స్వీయ రక్షణకై విధ్యార్థినులుకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సురక్షిత స్పర్శ, వరకట్న వేధింపులు, గృహ హింస, మానవ అక్రమ రవాణా, అత్యాచారాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. నిరాశ్రయులైన ఆడపిల్లలకు, మహిళలకు జిల్లా మహిళా, శిశు అభివృద్ధి శాఖ వారు నిర్వహిస్తున్న హెూమ్స్ ఉన్నాయని తెలిపారు. ఆడపిల్లలకు, మహిళలకు ఎటువంటి నష్టం కల్గినా 100, 1098, 181, 112 హెల్ప్ నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ స్టాప్ కేస్ వర్కర్, బి.కవిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, వకుళ రత్నమాల, ఉపాధ్యాయులు, బి.కేశవరావు, కె.లక్ష్మణరావు, ఎం.కృష్ణమూర్తి, ఎస్.హైమావతి, రవి కిరణ్, సునీత పాల్గొన్నారు.

118 కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-పలాస: ఒడిస్సా రాష్ట్రం నుండి కర్ణాటక రాష్ట్రం కు అక్రమంగా తరలిస్తున్న 118 కేజీల గంజాయిని సోంపేట రైల్వే స్టేషన్ వద్ద స్వాధీనం చేసుకున్నామని దీని విలువ 5,90,000 రూపాయలు ఉంటుందని పలాస రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.కె షరీఫ్ తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ రైల్వే జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీస్ ఆదేశాలు మేరకు విశాఖపట్నం లైన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ.రవి కుమార్ ఆధ్వర్యంలో గంజాయి తరలిస్తున్నారన్న దాడులు నిర్వహించామని తెలిపారు. ఆర్పిఎఫ్ ఓసీ ఎం.మహా పాత్ర, ఎస్ ఐ ఎం మాల్యాద్రి మరియు వారి సిబ్బందితో కలిసి సొంపేట రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం 2 ఫుట్ ఓవర్ బ్రిడ్జి కింద ఒడిస్సా రాష్ట్రం నుంచి రోడ్డు మార్గం ద్వారా కంచిలి వరకు గంజాయిని తీసుకువచ్చి సోంపేట రైల్వే స్టేషన్ నుండి ట్రైన్ ద్వారా రవాణా చేస్తున్న ఒడిస్సా మోహన బ్లాక్ లహగుడి కి చెందిన బిలప గొమాంగ్, రామపల్లికి చెందిన మంటూ దాలేయిలు గంజాయిని బెంగళూరుకు అక్రమంగా రవాణా చేసేందుకు ప్లాట్ ఫారం పై ఉండగా వారిని అదుపులోకి తీసుకొని ఇద్దరు వద్ద నుండి సుమారు 7 లగేజ్ సంచుల్లో ఉన్న118 %ఖ+% లు గంజాయిను సీజ్ చేశామని ఎస్సై తెలిపారు. అనంతరం ఇద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని, ఈ కేసులో నిందితులైన మిగిలిన నలుగురు నిందితులను అరెస్టు చేయవలసి ఉన్నదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి రవాణా నిర్మూలనకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టినందున అన్ని రైల్వే స్టేషన్లలో ప్రత్యేక బృందాలచే నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

వ్యాపార అభివృద్ధి చెందాలంటే ప్రతీ ఒక్కరు కష్టపడి పని చేయాలి

- జిల్లా పిడి కిరణ్ కుమార్

విశాలాంధ్ర-పోలాకి: వ్యాపార అభివృద్ధి చెందాలంటే ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని జిల్లా పిడి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల మహిళా సమైక్య మందిరలో 45 గ్రామ సంఘం సభ్యులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్న చిన్న వ్యాపారాలతో ముగింపు కాదని లక్షలాది కాదు కోట్లాది రూపాయలతో అభివృద్ధి చెందాలని పిడి కిరణ్ కుమార్ ఆదేశించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ విషయం అడిగి తెలుసుకోవాలని తెలిపారు. జిల్లా మొత్తం బ్యాంకుల్లో 800 కోట్లు మన డబ్బులే ఉన్నాయని, జిల్లా మొత్తం ఆరు వేలు మంది సభ్యులు ఉన్నట్లు వివరించారు. పోలాకి మండలంలో మంచి ప్రొడక్ట్ వ్యాపారాలు గ్రూపుల వారిగా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఎపిఎం రాజారావు ఏరియా కోఆర్డినేటర్ కొండలరావు అధ్యక్షులు కొయ్యాన వెంకటలక్ష్మి ఎం.మోహిని జి.పార్వతి కార్యదర్శి సిమ్మ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన టెక్ ఫెస్ట్

- శివానీ విద్యార్థులకు ప్రథమ బహుమతి

విశాలాంధ-ఎచ్చెర్ల: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల (శ్రీకాకుళం)లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రాంతీయ స్థాయి టెక్ ఫెస్ట్-2024 శ క్రవారంతో ముగిసింది. ఈ ఫెస్ట్లో 10 పాలిటెక్నిక్ కళాశాలల నుంచి విద్యార్థులు 64 ప్రాజెక్టను ప్రదర్శించారు. ఇందులో శ్రీ శివానీ పాలిటెక్నిక్ కళాశాల (చిలకపాలెం) ఎలక్ట్రికల్ బ్రాంచ్ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు ప్రథమ బహుమతి రూ.25 వేలు, శ్రీ వెంకటేశ్వర ఫార్మసీ కళాశాల (ఎచ్చెర్ల) కంప్యూటర్ బ్రాంచ్ విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టు ద్వితీయ బహుమతి రూ.10 వేలు దక్కించుకున్నాయి. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరగనున్న టెక్ ఫెస్టు ఈ రెండు ప్రాజెక్టతో పాటు మొత్తం 15 ప్రాజెక్టను ప్రదర్శించనున్నారు. శుక్రవారం సాయంత్రం నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమదాలవలస ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ రెండు రోజుల పాటు ఆహ్లాదరకరమైన వాతావరణంలో టెక్ఫెస్ట్ జరిగిందన్నారు. ఇలాంటి ఫెస్ట వల్ల విద్యార్థుల్లో నైపుణ్యం మరింత పెంపొందుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. జానకిరామయ్య, ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి.దామోదరరావు తదితరులు పాల్గొన్నారు. శ్రీకాకుళం నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 1500 మంది విద్యార్థులను ఈ ప్రాజెక్టను తిలకించారు.

విద్యార్థి మృతిపై సత్వర నివేదిక అందించండి

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ఎచ్చెర్ల మండలం ఎస్. ఎం. పురం సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థి గురువారం అర్ధరాత్రి ఉరి పోసుకొని మరణించడంపై జిల్లా అధికారులు సత్వర నివేదిక అందించాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి మృతిపై పూర్తి దర్యాప్తు జరపాలని, పరీక్షల ఒత్తిడి ఏమైనా ఉందా, లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో పరిశీలన జరిపి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కు ఆయా వివరాలు పంపాలని సూచించినట్లు తెలిపారు. నివేదికను అనుసరించి తదుపరి చర్యలకు వివిధ సిఫారసులు చేయనున్నట్టు సీతారాం తెలిపారు.

పాముకాటుతో మహిళ మృతి

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో స్థానిక పిట్టలసరియ గ్రామానికి చెందిన దాసరి రమణమ్మ (55) శుక్రవారం ఉదయం పొలం పనికి వెళ్ళింది. అయితే పొలంలో చేను కోత కోస్తుండగా విషసర్పం కాటుకు గురైంది. వెంటనే స్థానికులు కుటుంబ సభ్యులు హడావుడిగా టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. సమయం ఎక్కువ కావడంతో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్ హేమ తెలియజేశారు.

వసతి గృహాల మరమ్మతులకు రూ 39.33 నిధులు మంజూరు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ వసతి గృహాల మర మ్మతులకు నిధులను మంజూరు చేశారు. అందులో భాగంగానే ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో మూడు వసతి గృహాలకు 39.33 లక్షల నిధులను ఎమ్మెల్యే రవికుమార్ కార్యాలయం ప్రకటనలో పేర్కొంది. స్థానిక కొత్తకోట వారు వీధిలో ఉన్న ఎస్ డబ్ల్యూ బాయ్స్ హాస్టల్ మేజర్ మైనర్ మరమ్మతులకు 12.78 లక్షలు మంజూరు కాగా, మెట్టక్కి వలసలోని సంక్షేమ వసతి గృహం మరమ్మత్తుల నిమిత్తం 11 లక్షల 61 వేయి మంజూరు అయింది. పొందూరులోని కాలేజీ గర్ల్స్ హాస్టల్కు 14.9 4 లక్షల రూపాయలు విడుదలైంది. దీనికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, సోషల్ వెల్ఫేర్, సచివాలయ మరియు వాలంటీర్ వ్యవస్థ శాఖ మాత్యులు డోల శ్రీ బాల వీరాంజనేయులకు కృతజ్ఞతలు తెలిపారు.